॥ శ్రీ: ॥

హరిసర్వోత్తమ | హరే శ్రీనివాస | వాయుజీవోత్తమ

॥ శ్రీపురందరదాసవర్యాది సమస్త గురుభ్యోనమ: ॥

# శ్రీ పురందర విఠల సేవా ట్రస్ట్

శ్రీపురందరాశ్రమ, ఓం నగర్ పోస్ట్, ఆదవాని (తా), కర్నూలు (జి), ఆం. ప్ర.

॥ శ్రీ గురుగోవింద విఠలాత్మక శ్రీహరినారాయణ విఠలో విజయతే ॥

॥ శ్రీ మంత్రమందిర నిలయాయ నమ: ॥

॥ శ్రీ గురురాజో విజయతే ॥

**హరిదాస ఆధ్యాత్మిక సాధనకేంద్రమగు శ్రీ పురందర ఆశ్రమమందు 2-6-2010 తేదీన జరుగనున్న శ్రీ హరివాయుగురువుల ప్రతిష్ఠాపనా మహోత్సవము కొరకు భక్తులకు ఆహ్వానము**

## ఆహ్వాన పత్రిక

శ్రీ పురందర, శ్రీ విజయదాసవర్యులే మున్నగు హరిదాస ప్రవరుల అవిచ్ఛిన్న సత్పరంపరయందరుదెంచిన కీ॥శే॥ శ్రీగురుగోవింద విఠ్ఠలదాసులవారి శిష్యులైన హరినారాయణ విఠల దాసులు, ఆసక్తులైన భక్తబాంధవుల సంపూర్ణ సహకారంతో 11.5 ఎకరముల సువిస్తర స్థళమున సజ్జనుల ఆధ్యాత్మిక సాధనమునుద్దేశించి, సకల సదుపాయములతో సమకూరు "హరిదాస ఆధ్యాత్మిక సాధనకేంద్రమొకటి **శ్రీపురందర ఆశ్రమము"** పేరిట ఆదవాని - మాధవరం - మంత్రాలయము స్టేట్ హైవేను ఆనుకొని (ఆదవాని నుండి 26 కి.మి. అచటనుండి మంత్రాలయం 25 కి.మి.) నైసర్గిక రమణీయతతో అలరారు ధార్మిక, ఆధ్యాత్మికాది భావనాతరంగములు ప్రసరింపజేయు మంత్రాలయాది సుమారు 12 ఉత్తమ పవిత్ర క్షేత్రములచే పరివృతమైన ప్రదేశమునందు 'ఓం నగర్ బస్ స్టాపు' దగ్గిర వెలయుచున్నది.

ఈ పవిత్ర ప్రదేశమందు శ్రీ హరివాయుగురువుల దివ్య సన్నిధానమునుద్దేశించి 16000 చ. అ. సువిస్తర భవ్య మందిర మొకటి నిర్మింపబడుచు, అందు జగద్గురు శ్రీ రాఘవేంద్రస్వామి మఠము వేదాంత విద్యాసింహాసనాధీశ్వరులైన శ్రీ శ్రీ 1008 శ్రీ సుయతీంద్ర తీర్థ మహాస్వాములవారి కరకమలములతో, కాంచనబ్రహ్మాయగు శ్రీ వెంకటేశ్వర స్వామి, అన్నబ్రహ్మాయగు ఉడుపి శ్రీ కృష్ణ భగవానుడు, నాదబ్రహ్మాయని ప్రఖ్యాతిగాంచిన పంఢరపురి శ్రీ పాండురంగవిఠలస్వామి, చక్రధర నారాయణుడు, అవతారత్రయోపేత శ్రీ ముఖ్యప్రాణుడు, శ్రీరాఘవేంద్రస్వామి దివ్య సన్నిధానమునతో వెలయు మృత్తికా బృందావనము, భక్తి యోగి నారదాంశ సంభూతులైన శ్రీపురందరదాసులే మున్నగు భవ్య మూర్తుల ప్రతిష్ఠాపన మహోత్సవము నిజవైశాఖ బహుళ పంచమి బుధవారము (2-6-2010) ఉదయము 8- 35 ని॥ సరిపోవు మిథున లగ్న శుభముహూర్తమునందు గావింపబడుచున్నది.

ఈ మహా మహోత్సవమున పాల్గొని తమపాలిట సేవలను యథాశక్తి అందించి శ్రీ హరివాయుగురువుల పరమానుగ్రహ ప్రాప్తికొరకు **భక్తులందరికి మా హృత్పూర్వక ఆహ్వానమిదియే.** రండి! రండి!! నయనానందకరము, మహాపుణ్య ప్రాపకము, విశేషముగా శ్రీహరివాయుగురు తోషకారకమూ అగు ఈ మహా మహోత్సవమున తప్పక పాల్గొని కృతార్థులగుటకు మళ్ళీ మళ్ళీ కోరుచున్నాము.

ఇట్లు విన్నవించువారు

**తేది. 21-4-2010.**

**శ్రీహరినారాయణ విఠల దాసులు**
**(హెచ్. హనుమంతరావు)**
**అధ్యక్షులు మరియు సకల ధర్మదర్శులు**
**శ్రీ పురందర విఠల సేవా ట్రస్ట్**

**హెచ్. హనుమంతరావు - ఆదవాని**
**ఫోన్ - 08512 - 201073**
**సెల్ - 09394017134**
**హెచ్. శ్రీష్ - హైదరాబాద్.**
**సెల్ - 09391017137**
**డా॥ జి. శ్రీకాంత - మంగలూరు**
**సెల్ - 09481389119**